# PG Second Year Results Declared

**పీజీ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలు విడుదల**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో పీజీ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలను వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్-ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ తన ఛాంబర్‌లో గురువారం విడుదల చేశారు. వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.పి.నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో పీజీ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. పరీక్షలు నిర్వహించిన అతి తక్కువ సమయంలోనే పరీక్షా ఫలితాలు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుత కోవిడ్-19 ప్రభావంతో ద్వితీయ సంవత్సరం పీజీ పరీక్షలను సెప్టెంబర్ 28వ తేదీ నుండి అక్టోబర్ 13వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించి తక్కువ సమయంలోనే పరీక్షా ఫలితాలను విడుదల చేయడం పట్ల వర్శిటీ వైస్-ఛాన్సలర్ పరీక్షా విభాగాన్ని ప్రశంసించారు.

